క్లాస్ టీచర్ల భరతం పడతారు. విద్యావ ...ర సూత్రాల్లో పిల్లల స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలకి స్థానం లే... విపరీతమైన పోటీ ప్రపంచంలో, తల్లిదండ్రులు ... ట్టుబడిదారులై పిల్లల్ని ముడిసరుకుగా మార్చి, విద్యా... ంత్ర చట్రాల మధ్య గిరగిరా తిప్పి, బయటపడుతున... తుది ఉత్పత్తి పై పై రంగు, రూపుల్ని చూసి మురిసిపో... ంన్నారు తప్ప, ఈ ప్రాసెస్‌లో మనసు చచ్చిన శవాలే మిగులుతున్నా యని గ్రహించేదెవరు?

ఈ సంఘటన నాకూ కనువిప్పు కాగలదని అనుకుంటున్నాను. ఎందుకంటే, రోజు రోజుకీ పెరిగిపోతున్న ఒత్తిడి, చిరాకులతో, టీచర్‌గా నేనూ పిల్లలని క్రమశిక్షణ పేరుతో దారుణంగానే దండించాను.

ఇకపై కూడా నా క్రమశిక్షణ కొనసాగుతుంది. కానీ దండనతో మాత్రం కాదు. నేనూ ఓ విద్యార్థినై మళ్ళీ బాల్యాన్ని అనుభవిస్తాను. బాలల్ని అర్థం చేసుకుంటాను.

**-సి.వి.నరసింహదాసు**
**(కోల్‌కతా)**

# సారీ! కార్తీక్

"సౌమ్యా కార్తీక్ ఇంట్లో లేడా ఇల్లంతా ప్రశాంతంగా వుంది" అంటు భార్యని ప్రశ్నిస్తూ ఇంట్లోకి అడుగుపె ట్టాడు రమేశ్. భర్త పిలుపు విని వంటి ట్లోంచి బయటకు వచ్చింది సౌమ్య. భ... చేతికి కాఫీ కప్పు అందించి టీ.వి.ఆ... చేసింది.

రమేశ్ జేబులోంచి సిగరెట్ ప్యాకె... తీస్తూ..."కార్తీక్ స్కూల్ నుండి రాలేదా?" అంటూ ప్రశ్నించాడు.

"వచ్చాడు. డ్రాయింగ్ రూంలో కూర్చుని చదువుకుంటున్నాడు" అం... సౌమ్య.

టేబుల్ ముందు కూర్చుని శ్రద్ధగ... చదువుకుంటున్న కొడుకుని చూసి రమే... సంతోషంతో పొంగిపోతూ-

"హాయ్ కార్తీక్! హోమ్ వర్క్ చేస్తు న్నావా?" అంటూ ఆప్యాయంగా పల... రించాడు.

"అవును నాన్నా" అన్నాడు కార్తీ... తల పైకెత్తకుండానే.

"శభాష్ కార్తీక్" అంటూ కొడుక... భుజంపై చేయి వేసి మెచ్చుకున్నాడ... రమేశ్.

అప్పటివరకు వాళ్ళ సంభాషణ... వింటున్న సౌమ్య-

"మీకీ విషయం తెలుసా?" అంటు... భర్తని ప్రశ్నించింది.

"ఏ విషయం" తెలియనట్టుగ... నొసలు చిట్లిస్తూ ప్రశ్నించాడు రమేశ్.

"ప్రక్కింటి రామారావుగారి అబ్బా... యికి మ్యాథ్స్‌లో ఎన్ని మార్కులు వచ్చాయె... తెలుసా? హండ్రెడ్‌కి నైంటీ సెవెన్. మ... మన వాడికి సెవెంటీ సిక్స్ ఈమధ్య వీడి... చదువు మీద శ్రద్ధ తగ్గింది. ఆటలు బాగ... ఎక్కువ అయ్యాయి. ఈమధ్య వీడికి ప... భయం తగ్గింది" అంటూ భార్య చెబు... తుంటే రమేశ్ ఆశ్చర్యపోతూ,

"కార్తీక్ హాఫ్ ఇయర్లీ ఎగ్జామ్స్ అయి... పోయాయి కదా! ప్రోగ్రెస్ కార్డ్ ఇవ్వ... లేదా" కొడుకుని ప్రశ్నించాడు కోపంగా.

కార్తీక్ భయం నిండిన కళ్ళతో తండ్రి వంక చూస్తూ..బ్యాగ్‌లో నుంచి ప్రోగ్రెస్ కార్డు తీసి తండ్రి చేతికి ఇచ్చాడు. ప్రోగ్రెస్ కార్డ్ చూసిన రమేశ్ ఆవేశంగా "ఏంట్రా ఈ మార్కులు" అంటూ ప్రశ్నిస్తూ కార్తీక్ చెంపపై కొట్టాడు.

"అమ్మా" అంటూ గట్టిగా కేకవేస్తూ తల్లి చాటుకు పరిగెత్తాడు కార్తీక్.

మళ్ళీ కొడుకు పై చెయ్యెత్తి కొట్టడానికి సిద్ధమవుతున్న రమేశ్‌కి అడ్డువచ్చింది సౌమ్య.

"ఇకనుండి బాగా చదువుతాడు లెండి. హాఫ్ ఇయర్లీ ఎగ్జామ్స్‌లో తక్కువ మార్కులు వచ్చినా, యాన్యువల్ ఎగ్జామ్స్‌లో స్కూల్ ఫస్ట్ వస్తాడు లెండి. వాడు సరిగ్గా చదవకపోవడానికి కారణం పూర్తిగా వాడే కాదు తప్పు నాలోను వుంది" అంటూ భర్తను ఆపింది.

అయినా ఆవేశం తగ్గని రమేశ్ భార్య వంక, కార్తీక్ వైపు కోపంగా చూస్తూ వరండా వైపు నడిచాడు.

"అమ్మా! మరేమో నాకు ఇంగ్లీష్ సబ్జెక్ట్ అంటే చాలా ఇంట్రెస్ట్. శేఖర్ మ్యాథ్స్ బాగా చేస్తాడు. అందుకే వాడికి మ్యాథ్స్‌లో మంచి మార్కులు వస్తాయి. నేను బాగా ట్రై చేస్తున్నాను. వాడిని మించిన మార్కులు మ్యాథ్స్ సబ్జెక్ట్‌లో సాధించాలని. కానీ మొన్న ఎగ్జామ్స్ సమయంలో నాకు ఒంట్లో బాగోలేదు కదా! అందుకే ఆ సబ్జెక్ట్ బాగా రాయలేకపోయాను" అంటూ కార్తీక్ తల్లితో చెబుతున్న మాటలు వినిపించినా అంతగా పట్టించుకోలేదు రమేశ్.

రెండు నిమిషాల తరువాత ఇంట్లోకి వస్తూ..

"ఈ ఇయర్ నువ్వు సెవెన్త్ క్లాస్ అన్న విషయం మర్చిపోవద్దు కార్తీక్. యాన్యువల్ ఎగ్జామ్స్‌లో నువ్వు ఖచ్చితంగా క్లాస్ ఫస్ట్ రావాలి. బీ కేర్ ఫుల్" అంటూ సీరియస్‌గా చెబుతూ కసిగా సిగరెట్ అంటించాడు రమేశ్.

★ ★ ★

ఆఫీసులోకి ఆలస్యంగా అడుగుపెట్టాడు రమేశ్.

అటెండర్ నమస్కరిస్తూ "సార్..అటెండెన్స్ రిజిస్టర్ మేనేజర్‌గారి క్యాబిన్‌లోకి వెళ్ళింది" అంటూ చెప్పాడు.

హడావిడిగా మేనేజర్ క్యాబిన్‌లోకి అడుగుపెడుతూ "గుడ్ మార్నింగ్ సార్" అన్నాడు వినయంగా.

ఆయన తలెత్తి రమేశ్ వైపు విసుగ్గా చూస్తూ రిజిస్టర్ అందించాడు.

రిజిస్టర్‌లో సంతకం చేసి...హుషారుగా బయటకు వస్తున్న అతడికి "రమేశ్" అన్న పిలుపు వినిపించి చటుక్కున వెనక్కి తిరిగి "యస్..చెప్పండి సార్" అంటూ మేనేజర్ వైపు వినయంగా చూశాడు రమేశ్.

"నిన్న నేను అడిగిన ఫైల్ పూర్తి చేశావా?"

"చేశాను సార్"

"అలాగైతే...ఆ ఫైల్ ఇలా తీసుకురా! ఈరోజు ఆ ఫైల్ హెడ్ ఆఫీసుకు పంపించాలి" అన్నాడు మేనేజర్ రామానుజం.

"సార్..అదీ..ఓ టెన్ మినిట్స్‌లో మీ ముందుంటాను" అంటూ కదిలాడు. అరగంట తరువాత మేనేజర్ క్యాబిన్‌లోకి వెళ్ళాడు.

"సార్ మీరడిగిన ఫైల్" అంటూ తను ప్రిపేర్ చేసిన స్టేట్‌మెంట్స్ మేనేజర్ టేబుల్‌పై వుంచాడు. పది నిముషాల తరువాత రమేశ్‌కి మేనేజర్ వద్ద నుండి పిలుపు వచ్చింది.

"రమేశ్! నువ్వు ప్రిపేర్ చేసిన స్టేట్‌మెంట్స్ చాలా బాగున్నాయి. బట్ ఇందులో స్పెల్లింగ్ మిస్టేక్స్ చాలా వున్నాయి. అవన్నీ కరెక్ట్ చేసుకుని కంప్యూటర్ ప్రింట్స్ మళ్ళీ తీసుకురా. నీ ప్రక్క సీట్లో వున్న రావుగారిని చూసి నేర్చుకో రమేశ్ వర్క్ ఎలా చేయాలో! అప్పగించిన వర్క్ అడిగిన సమయానికి పూర్తి చేస్తాడు. వర్క్ ఎంతో పర్‌ఫెక్ట్‌గా వుంటుంది. ఆఫీసుకి సరి అయిన సమయానికి వస్తాడు. మీరిద్దరూ ఎంతో కాలంగా ఫ్రెండ్స్. కానీ అతనిలోని బెస్ట్ క్వాలిటీస్‌లో ఒక్కటి కూడా నువ్వు గ్రహించలేకపోయావు" అంటూ రామానుజం గారు చిరుకోపంగా అంటుంటే..ఫైల్ తీసుకుని నీరసంగా తన కుర్చీవైపు కదిలాడు రమేశ్.

మళ్ళీ ఆయనే..."రమేశ్ ఇలారా!" అంటూ పిలిచి...

"రమేశ్! నేనిలా చెప్పానని నీవు మరోలా భావించవద్దు. నీవు తెలివైనవాడివి. కాదని నేను అనను. కానీ నీవు చిన్న చిన్న విషయాల పట్ల శ్రద్ధ తీసుకోవు. మనం చిన్న తప్పులుగా భావించే ఎన్నో విషయాలు మన జీవిత గమనాన్ని మన వ్యక్తిత్వాన్ని నిర్దేశిస్తాయన్న విషయాన్ని నీవు తెలుసుకోవాలి. ముందు నీవు నీ ఇంగ్లీష్ నాలెడ్జ్ పెంచుకో. ఇక ముందు ఇలాంటి మిస్టేక్స్ రాకుండా జాగ్రత్త తీసుకో!" అంటూ రామానుజంగారు చెబుతుంటే "అలాగే సార్" అంటూ బయటకు కదిలాడు రమేశ్. కంప్యూటర్ ముందు కూర్చున్న అతడి కళ్ళముందు కార్తీక్ రూపం కదిలింది.

★ ★ ★

వరండాలో కూర్చుని పేపర్ చదువుతున్న కార్తీక్, సౌమ్యల దగ్గరికి వచ్చాడు రమేశ్.

"ఏమండి..ఈవేళ పేపర్ చూశారా?" ప్రశ్నించింది సౌమ్య.

చూడలేదన్నట్టుగా తల అడ్డంగా ఊపాడు రమేశ్.

"ఈరోజు ఇంగ్లీష్ పేపర్ 'కిడ్స్ స్పెషల్'లో మన కార్తీక్ రాసిన స్టోరీ ప్రింట్ అయిందండి" అంటూ సంతోషంగా చెబుతూ పేపర్ భర్త చేతికి అందించింది సౌమ్య.

స్టోరీ చదివి కార్తీక్‌ని అభినందిస్తూ..తలపై ప్రేమగా నిమిరాడు రమేశ్.

**-గొరిపాటి శ్రీను**
**(హైదరాబాద్)**